రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

మార్చి 13, 2014

# మావోఇష్టులు మరలా దాడి చేసారు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

మావోఇష్టులు మరోసారి దాడి చేసారు. సి.ఆర్.పి.ఎఫ్., చటిస్ గర్ కు చెందిన పోలీసులు చాలామంది ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. దేశ రక్షణ కర్తవ్యాన్ని పూరించడంలో భాగముగా వారు ప్రాణత్యాగము చేసారు.

మావోఇష్టుల బెడద దేశం ఎదుర్కొంటున్న ఒక పెద్ద సమస్య. కేంద్ర భారతంలోని చాలా తెగలకు చెందిన వారు నివసించే జిల్లాలు వారి నిర్వహణ, ప్రాబల్యములో ఉన్నాయి. అవి మావోఇష్టులు ఆదిపత్యములో ఉన్న ప్రాంతాలు. అక్కడి సామాన్యులు అణగారిన వర్గాలకు చెందినవారు. అక్కడ జిల్లా యంత్రాంగం యొక్క ప్రాబల్యం చాలా తక్కువ. మావోఇష్టులు పన్నులు వసూలు చేస్తారు. వారి చేల్లిపులు పొందే కార్యకర్తలు ప్రతి గ్రామంలోనూ ఉంటారు. వారు పూర్తిగా సాయుధులై ఉంటారు. మావోఇష్టులు సిద్ధాంత పరముగా తప్పుత్రోవ పట్టినవారు కాదు. వారు సంఘ సంస్కర్తలూ కారు. మావోఇజం ఒక పేదరిక నిర్మూలన పథకం కాదు. అది ఒక సిద్ధాంత పరమైన ఉద్యమం, భారత పార్లమెంటరీ వ్యవస్థను కూలదోసి దాని స్థానములో వారి సిద్ధాంతాల కనుగుణమైన నియంతృత్వాన్ని ఏర్పాటు చేయాలనేది వారి ముఖ్యోద్దేశము. వారి సిద్ధాంతములో ప్రజాస్వామ్యానికి తావులేదు, స్వతంత్యత లేదు, జీవించే హక్కు లేదు, చట్టానికి విలువ లేదు, వాక్స్వాతంత్ర్యం లేదు. ప్రపంచవ్యాప్తముగా చూసిన సిద్ధాంత నియంతృత్వములో భాగముగా ప్రజలను అత్యాచారానికి గురి చేస్తారు.

మావోఇజమును ఎలా ఎదుర్కోవాలి? మావోఇష్టుల ప్రాబల్యము ఉన్న ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధిని సాధించడం ద్వారా మావోఇజంను నిర్మూలించ వచ్చు అనే సానుభూతిపరుల వాదనను మనము అవలంభించాలా? అది అర్ధ సత్యం మాత్రమే కాదు. ఏ ప్రభుత్వానికయినా మావోఇస్తుల ప్రాబల్యం కలిగిన ప్రాంతాల్లో ప్రవేశించడం, శాంతి భద్రతలను నెలకొల్పడం అనేవి ముందుగా సాధించాల్సిన అంశాలు. ముందు మందు పాతరాలను తీసివేయాలి. వ్యక్తిగత సైన్యం చేతిలో ఉన్న ఆయుధాలను ఎరిపారేయాలి. సామాన్యున్ని

బెదిరించి చేసే డబ్బు వసూళ్ళను అంతం చేయాలి. ఈ ప్రాంతాలలో స్కూళ్లు, కాలేజీలు, వైద్యశాలలు, పంచాయతి భవనాల లాంటివి నిర్మించడానికి జిల్లా అధికారులు, పి.డబ్ల్యు.డి. కాంట్రాక్టర్లు ఎలా ప్రవేశించగలరు.

ఈ ప్రాంతాలలో ఆయుధాలు, ఆయుధ సామగ్రిని అందజేసే స్థలాలను చెదరగోట్టాలి. సరిహద్దులనుండి దొంగతనముగా తెచ్చిన, లేక పోలీసుల ఆయుధ భాండాగారాల నుండి దొంగిలించిన ఆయుధాలపై మావోఇష్టులు ఆధారపడుతున్నారు. తమ ప్రత్యర్థుల ఆయుధాలను మావోఇష్టులు తమ ఆయుధాలుగా భావిస్తారు. ఈ సందర్భములో వారి ప్రత్యర్థులు ప్రభుత్వం లేక పోలీసులు మాత్రమే.

ఈ హింసాత్మక చర్యలకు దేశ సామాన్యుల, రక్షణ సిబ్బంది ప్రాణాలను ఎన్నాళ్ళు తాకట్టు పెట్ట దలుస్తున్నది? వారు ఆ ప్రాంతాలలో అభివృద్ధి పదకాలను అడ్డుకొనేందుకు ఎంత కాలము అవకాశమిస్తారు? వివిధ తేగల అభ్యున్నతికోసం కట్టిన భవనాలను, ఆస్తులను ఇంకా విద్వంశం చేయడాన్ని మనము అనుమతించాలా? దేశ మౌళిక వనరులపై ప్రధాన హక్కు తెగలవారిదేనన్న విషయాన్ని స్పష్టంచేయాలి. తేగల ప్రజలను మావోఇష్టులనుండి వేరు చేయాలి. మావోఇష్టులకు వ్యతిరేకముగా ఇప్పుడ జరిగుతున్నది అర్ధ ప్రయాస మాత్రమే. భారత దేశం యెక్క సంపూర్ణ శక్తితో వారిని ఎదిరించాలి.

✶✶✶✶✶